# Visit of External Affairs Minister to United Arab Emirates

November 26, 2020

# యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు విదేశీ వ్యవహారాల మంత్రి పర్యటన

నవంబర్ 26, 2020

విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్, 2020 నవంబర్ 25-26 తేదీల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో రెండు రోజుల పాటు అధికారికంగా పర్యటించారు. అబుధాబి క్రౌన్ ప్రిన్స్ హిజ్ హైనెస్ (హెచ్‌హెచ్) షేక్ మహమ్మద్ బిన్ జయేద్ అల్ నహ్యాన్‌ను ఆయన కలుసుకున్నారు అలాగే తన సహచర యూఏఈ విదేశాంగ మంత్రి హెచ్‌హెచ్ షేక్ అబ్దుల్లా బిన్ జయేద్ అల్ నహ్యాన్‌తో చర్చలు జరిపారు. అబుధాబిలో ఉన్న భారతీయ సమాజానికి చెందిన సంఘాల ప్రతినిధులతో కూడా ఆయన వర్చువల్‌గా సమావేశమయ్యారు.

ఈఏఎం నవంబర్ 25న అబుధాబి క్రౌన్ ప్రిన్స్‌ను కలుసుకొని, భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తరఫున శుభాకాంక్షలను, అలాగే కోవిడ్-19 మహమ్మారి సమయంలో భారతీయులను కంటికిరెప్పలా చూసుకుంటున్నందుకు గాను యూఏఈ నాయకత్వానికి ఆయన ప్రశంసలను తెలియజేశారు. పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలను కూడా వారు చర్చించారు.

మొత్తం ద్వైపాక్షిక అంశాలన్నింటిపైనా నవంబర్ 26న ఈఏఎం మరియు యూఏఈ విదేశాంగ మంత్రి చర్చలు జరిపారు. కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోవడంలో ఆరోగ్యం మరియు ఆర్థికం రెండింటి పరంగా భారత్ సాధిస్తున్న పురోగతి గురించి యూఏఈ వర్గాలకు ఈఏఎం వివరించారు. వాణిజ్యం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఇంధనం, ఆహార భద్రత మరియు రక్షణ రంగాలతో సహా తమ మధ్యనున్న సమగ్ర వ్యూహాత్మక సహకారాలకు సంబంధించిన వివిధ అంశాల్లో తమ భాగస్వామ్యాన్ని ఇరు పక్షాలు సమీక్షించాయి. తాజాగా చోటుచేసుకున్న ప్రాంతీయ అలాగే అంతర్జాతీయ పరిణామాలను ఈఏఎం మరియు యూఏఈ విదేశాంగ మంత్రి చర్చించారు. అదేవిధంగా వివిధ బహుళపక్ష అంశాలపై సమన్వయాన్ని కొనసాగించేందుకు వారు అంగీకరించారు.

అబుధాబిలోని భారతీయ సమాజానికి చెందిన ప్రతినిధులతో తన వర్చువల్ సమావేశం సందర్భంగా, కోవిడ్ మహమ్మారి సమయంలో అక్కడి భారతీయ పౌరుల సంరక్షణ కోసం భారతీయ సంఘాలు చేసిన కృషిని ఈఏఎం కొనియాడారు. కోవిడ్ తదనంతరం సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు సంబంధించిన అంశాల విషయంలో అన్నిరకాలుగా సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆయన వారికి భరోసానిచ్చారు.

**న్యూఢిల్లీ**
**నవంబర్ 26, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.